తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం 30 జూలై 2025 | పేజీలు : 08
Follow :



# స్పీకర్ మంత్రి ముందే కాంగ్రెస్ నేతల జగడం

## నువ్వెంత అంటే నీవెంత

- ముక్కున వేలేసుకున్న అధికారులు నాయకులు
- పోలీసుల జోక్యంతో సర్దుమనిగిన గొడవ



**వికారాబాద్ జిల్లా బ్యూరో జూలై 29 (జనం సాక్షి):**
కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో అంత చిక్కని పరిస్థితి నెలకొంది. పార్టీ సీనియర్ నాయకుల మధ్య దూరం పెరుగుతుంది. ఇప్పటికే పార్టీకి పనిచేసిన కొంతమంది సీనియర్లు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పటిదాకా ఐక్యంగా ఉన్నామంటున్న కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు బట్టబయలైతున్నాయి. పార్టీ కార్యక్రమం జరిగిన అధికార కార్యక్రమం జరిగిన ఏదో ఒక సాకుతో జగడం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే వికారాబాద్ పట్టణంలో జరిగిన అధికార కార్యక్రమంలో ఇద్దరు కాంగ్రెస్ నేతలు అధికారులు స్పీకర్ మంత్రి ఇతర నాయకుల సాక్షిగా వేదికపై జగడం చేసుకొంద్రు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిగుళ్ల పల్లి రమేష్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు వచ్చాయి. ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా వేదిక పైకి తెలంగాణ శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు జిల్లా స్థాయి అధికారులను ఆహ్వానించారు. వీరితోపాటు ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులను వేదికపై ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగుళ్లపల్లి రమేష్ ఒక్కొక్క పేరును చెప్పడంతో ఆహ్వానితులు వేదికపై ముఖ్య నాయకులు ఆహ్వానించారు. అందులో వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పేరు పిలువకపోవడం పట్ల ఇద్దరు నేతల మధ్య జగడం ముదిరింది. స్పీకర్ మంత్రి జిల్లా స్థాయి అధికారుల ముందే ఇద్దరు నేతలు నువ్వెంత అంటే నీవెంత అంటూ గొడవకు దిగారు. అధికార కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఇద్దరు గొడవ చేసుకోవడంతో కొంతసేపు కార్యక్రమం ఆగింది. తర్వాత గొడవ పెరగడంతో వికారాబాద్ పోలీసులు వ్యక్తం చేసుకుని గొడవ జరగకుండా ఇద్దరు నేతలకు సర్ది చెప్పారు. ఇలాంటి గొడవ వీరిద్దరి మధ్య కొత్తేమీ కాదు. గతంలో ఇలాంటి గొడవ జరిగింది. ఇటీవల కాంగ్రెస్ నాయకులు చిగుళ్లపల్లి రమేష్ నిర్వహిస్తున్న ఒక కార్యక్రమంలో ఆహ్వాన పత్రికలో పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పేరు వేయలేదు. దీంతో వారిద్దరి మధ్య మరింత అగాధం పెరిగింది. ఈ కార్యక్రమంలో అవకాశం దొరకడంతో ఇద్దరు నేతలు గొడవకు దిగారు. కాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల మధ్య రోజుకు దూరం పెరుగుతుంది. ఇప్పటివరకు పార్టీలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకులంతా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న నాయకుల మధ్య గ్రూప్ తగాదాలు పెరిగిపోతున్నాయి. దీంతో కాంగ్రెస్ నేతల మధ్య సమన్వయం లేకుండా పోతుంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకుల తగాదాలు పార్టీకి దూరంగా ఉన్న నాయకుల వల్ల నష్టం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇప్పటికే చర్చ జరుగుతుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకొని ఇరువురి మధ్య రాజి కుదిరిస్తే కాంగ్రెస్ పార్టీలో గొడవలు సర్దుకుంటాయని మరి కొంతమంది నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## దాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్, లైబ్రరీ గదుల శిలాఫలక ఆవిష్కరణ



**దోమ, జులై 29 (జనం సాక్షి) :**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విద్యా విధానం 2020 అనుగుణంగా, పీఎం శ్రీ పాఠశాలగా గత సంవత్సరం ఎంపికైన వికారాబాద్ జిల్లాలోని దాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి ఉత్తమ పాఠశాలగా గుర్తింపు పొందింది. విద్యార్థుల కోసం ఎక్స్పోజర్ విజిట్‌లు, క్షేత్ర పరిశీలనలు, ప్రయోగాలు, వార్షికోత్సవాలు, పాఠశాల మరమ్మత్తులు, గణిత దినోత్సవం, సైన్స్ దినోత్సవం, కాంప్లెక్స్ స్థాయి సైన్స్ ఫెయిర్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో విజ్ఞాన ప్రదర్శనలలో పాల్గొనడం, మండల, జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలవడం వంటి కార్యక్రమాలను ఈ పాఠశాల అత్యంత సమర్థవంతంగా నిర్వహించింది.
ఈ నేపథ్యంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మంజూరైన అటల్ టింకరింగ్ మరియు గ్రంథాలయ గదుల శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం జులై 29న ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, ఏఈ పరుశురాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనసూయ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కైదమ్మ కుంట చెరువును సుందర శోభితంగా తీర్చిదిద్దుతా..

- వర్షాకాలంలోపు కైదమ్మ కుంట చెరువు పనులను పూర్తి చేయండి
- ఇరిగేషన్ అధికారులకు రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఆదేశం



మెయిన్‌లో..

## రైతుల కోసం పంట బీమా పథకం

- పామాయిల్ పంట ద్వారా అధిక లాభాలు
- పంట కొనుగోలు కోసం పరిశ్రమల స్థాపన
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మెయిన్‌లో..

## వాళ్లు వీళ్లేనా..!

- జిల్లాలో అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సంచారం
- సుల్తాన్పూర్ దగ్గర త్రుటిలో తప్పించుకున్న దొంగల ముఠా
- దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు
- బైక్ స్వాధీనం దర్యాప్తు ముమ్మరం

మెయిన్‌లో..

## అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ

- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇంచార్జ్ మంత్రి, స్పీకర్, చీఫ్ విప్‌లతో కలిసి శంకుస్థాపనలు

### స్నేహం అంటే ప్రాణం...

# చిన్ననాటి మిత్రుని ఇంటికి డిప్యూటీ సీఎం

**తాండూరు జులై 29(జనంసాక్షి):** స్నేహమంటే ప్రాణమిచ్చే మనిషి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయింది. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పర్యటన క్రమంలో యాలాల మండలము జుంటుపల్లి గ్రామంలోని డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లందరినీ కొద్దిసేపు పక్కన పెట్టి చిన్ననాటి మిత్రుని కుటుంబ సభ్యులందరితో ప్రశాంతంగా గడిపారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు పేరుపేరునా ఆరా తీశారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగినప్పటికీ చిన్ననాటి బంధాన్ని గుర్తుచేసు కొని మరి ఇంటికి రావడమే కాదు



ప్రజా ప్రతినిధులు అందరినీ పక్కనపెట్టి ప్రత్యేకంగా సమయం కేటాయించి యోగక్షేమాలు ఆరా తీయడంతో డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనంద భాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవీందర్ రెడ్డి ఇంట్లోని ప్రతి గదిని పరిశీలించి చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.



డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం వివరించగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కుల్కచర్ల ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్, డీఈఓలకు టీఎస్ యుటిఎఫ్ ఫిర్యాదు**

**వికారాబాద్ జులై 29, (జనంసాక్షి):** టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుల్కచర్ల మండలం ఎంఈఓ హబీబ్ అహ్మద్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం నాడు అధికారులకు వినతిపత్రం అందజేశారు, కొన్ని సంఘాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారని అటు పాఠశాల ఇటు మండల విద్యాధికారి విధులకు ఎగనామం పెడుతూ ఉపాధ్యా య సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తూ, విద్యాధికారి మండలంలోని అందరూ ఉపాధ్యాయులకు సమన్యాయం చేయవలసిన అధికారి కొన్ని సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని, మండలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సంఘాల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తూ, కావాలని సమస్యలు సృష్టించి కాలయాపన చేస్తున్నారని, గత సంవత్సరం జూన్, జూలై నెలలో జరిగిన బదిలీలలో కొన్ని ఉపాధ్యాయుల ఖాళీలు లేనప్పటికి ఉన్నట్లుగా చూయించి ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అనేక తప్పులు చేశారని, ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించిన ఫైళ్లను జిల్లా విద్యాశాఖ అధికారికి పంపడంలో నెలల తరబడి మండల విద్యాధికారి కార్యాలయంలో ఫైలు మూలుగుతున్నాయని మండల విద్యాధికారికి సంఘ సభ్యత్వం మీద ఉన్న శ్రద్ధ ఫైల్ క్లియర్ చేయడంలో లేదని, విద్యాధికారి ఏ సంఘాలతో సంబంధం లేకుండా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సమన్యాయం పాటించవలసిన అధికారి ప్రధాన సంఘానికి ఏజెంట్గా వివరిస్తూ సాక్షాత్తు సభ్యత్వ క్యాంపెన్లో ప్రత్యక్షంగా తేదీ 28 .7. 2025 నాడు పాల్గొనడం జరిగిందని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల విద్యార్థుల విద్యా



భివృద్ధిని కాపడవలసిన మండల విద్యాధికారే ఉపాధ్యాయులచే ఆ సంఘానికి సభ్యత్వం చేయించడం ఏమిటని ఇది ఉపాధ్యాయుల పైన తీవ్ర ప్రభావాన్ని చూపారని నిబంధన ప్రకారం మండల విద్యాధికారి ఎలాంటి సంఘాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించవలసిన ఉండగా ఒక సంఘానికి తొత్తుగా మారి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని నిబంధనలు అతిక్రమించి పాలన వ్యవహారాల్లో తాత్సారం చేస్తున్న ఎంఈఓను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని టిఎస్‌యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం, ఏ రాములు జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి రీజనల్ డైరెక్టర్ హైదరాబాద్ కు మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు.

## గాడితప్పిన పాలనలో

# గ్రామానికో వైన్స్

- **అమలుకాని హామీలు ఇచ్చి ఆదాయంకై మద్యం పాలసీ చట్ట సవరణ సరికాదు**
- **వికారాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల్ల అశోక్**



**వికారాబాద్ జులై 29, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఉరికో వైన్స్ ఇంటిం టికి మద్యం అంశంపై క్యాబినెట్ లో చర్చించి ఆమోదించే దిశగా నిర్ణయాలు తీసుకోవడం సిగ్గు మాలిన చర్య అని వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల్ల అశోక్ పత్రికా ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇంటింటికి మద్యం క్యాబినెట్ ఆమోదించడం సిగ్గుమాలిన చర్య అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేక ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక తెలంగాణ ప్రజలను మత్తులో ముంచి కాలం గడపాలని చూస్తుందన్నారు, కెసిఆర్ పాలనలో ఇంటి ఇంటికి తాగునీళ్లు ఇస్తే కాంగ్రెస్ పాలనలో గ్రామ గ్రామానికి వైన్స్ షాపులు ఇస్తున్నారని, నిన్న జరిగిన క్యాబినెట్లో ఇప్ప టినుండి మున్సిపాలిటీకి ఒక పబ్బు గ్రామానికి ఒక వైన్స్ పెట్టి రాష్ట్ర ఆదాయం దండుకోవాలని దద్దమ్మ మంత్రులు ఆలోచన విరమించుకోవాలన్నారు, గతంలో రేవంత్ రెడ్డి కేసిఆర్ తెలంగా ణను తాగుబోతు తెలంగాణగా మార్చిందని ఆరోపించి ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మద్యపానం నిషేధిస్తా అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ చట్ట సవరణ చేయడం సిగ్గుచేటన్నారు, ప్రస్తుతం ఉన్న వైన్ షాప్ ల లైసెన్సులను ఫీజు 2లక్ష రూపా యలు నుండి 3 మూడు లక్షలకు పెంచడం ఏమిటన్నారు, మేనిఫెస్టోలో తెలంగాణ యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక విచ్చలవిడిగా మద్యం విక్రయించి తెలంగాణ యువతను మద్యం మత్తులో ముంచాలని కుట్ర జరుగుతోందని ఈ నిర్ణ యాన్ని ఉపసంహరిం చుకోవాలని లేని పక్షంలో ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహా సభలను జయప్రదం చెయ్యండి

- **జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్**



**హయత్ నగర్, జులై 29 (జనంసాక్షి):** మొయినాబాద్ మండల కేంద్రంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా మహా సభల ను జయప్రదం చేయాలని మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 చివరలో కాన్పూర్, ఉత్త రప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడిందని, ఎర్రజెండాకు 100 సంవత్సరాలు పూర్తి అవుతున్నదని వారు అన్నారు. మహిళలకు సామాజిక సమానత్వం, యువతి యువ కులు 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు, ప్రైవేటు యాజమాన్యంలోని సంస్థల జాతీయం, భూ సంస్కరణ లు, అట్టడుగు కులాలకు సామాజిక న్యాయం, సమ్మెలు, నిరసనలు మొదలగు అంశాలతో పార్టీ ముందడుగు వేస్తుందని వారు తెలియజేశారు. నేడు ప్రజా ఆదరణ పెంచుకోని భారత దేశంలో కార్మిక, కర్షక, పేదలకు అనునిత్యం అండగా నిలబడుతుందని వారు పేర్కొన్నా రు. జిల్లా మహా సభలను మేధావులు, అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయగలరని వారు విజ్ఞప్తి చేశారు.

## హనుమాన్ ఆలయంలో కూలిన ధ్వజస్తంభం



**కేశంపేట్ , జూలై 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభం కూలిపోయింది. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు పది సంవత్సరాల ఆలయంలో భక్తులు ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. ధ్వజస్తంభం క్రింది భాగం పూర్తిగా పోవడంతో ఈదురు గాలులకు కూలిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట్, జులై 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెరపోల్ల హనుమంతు మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్మోహన్ రెడ్డి , చంద్రయ్య గౌడ్, ఏర్పుల లింగం, రెడ్డెమోని లక్ష్మణ్ , ఉదయ్ గౌడ్, దశరథ్ , సందీప్, తక్రుబ్ , ఉరడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే ను కలిసిన కాలనీ వాసులు



**ఉప్పల్ జూలై 29 (జనంసాక్షి):** రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని. ఈరోజు వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసారు. ఈ మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు. ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని శాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు కూడా త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు , సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్,ఆర్ .గోవింద్, ఏ విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, నవీన్, కీర్తి ,చారి, సయ్యద్, చారి ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలీ కిక్కిరిసి

- ఎక్కడ చూసినపెద్ద పెద్ద క్యూలైన్లు కనిపించాయి



**ఓయూ జులై 29 (జనంసాక్షి):** నాగ దేవతకు పాలు నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకు నేందుకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆల యాలకు వచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న ప్రసిద్ధ నాగదేవత రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణం భక్త జనులతో నిండిపోయింది. పెద్ద సం ఖ్యలో భక్తులు రావడంతో భారీ క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఇక రద్దీ వల్ల ఆల యంలోకి వెళ్లలేని వాళ్ళు ఆలయ ప్రాంగణం వెనుకవైపు ఉన్న నాగదేవత అమ్మవారు, శివలింగం ఉన్న చోట పూజలు చేశారు. యూనివర్సిటీ మెయిన్ రోడ్డులో ప్రధాన ఆలయానికి అక్కడక్కడ పుట్టలు, నాగదేవత ప్రతిమలు ఉన్న చోట కూడా మహిళలు పూజలు నిర్వహించి మొక్కలు సమర్పించుకున్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

• వ్యవసాయ అధికారి శిరీష



**కేశంపేట్, జులై 29 (జనంసాక్షి) :** విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మం డల వ్యవసాయశాఖ అధికారి శిరీష డీలర్లను హెచ్చరించారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్, ఇప్పలపల్లి లోని అనన్య ట్రేడర్స్ సీడ్స్ షాపులను ఏవో తనిఖీ చేశారు. రిజిస్టర్, బిల్ బుక్కులను పరిశీలించారు. ప్రతిరోజు విత్తనాల, ఎరువుల ధరలను స్టాక్ బోర్డుపై నమోదు చేయాలన్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేయొద్దని అన్నారు.

## రాజేంద్రనగర్‌లో నల్లమందు కలకలం



**రాజేంద్రనగర్,జూలై29(జనంసాక్షి):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నల్లమందు పట్టుబడడం కలకలం రేపింది. కల్తీ కల్లు తాగి ఒక వైపు జనం మృత్యువాత పడుతున్న మరో వైపు నల్ల మందు సరఫరా మాత్రం ఆగకపోవడం గమనార్హం. రంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ సిబ్బందితో కలిసి 750 గ్రాములు నల్లమందును పట్టుకున్నారు. నిందితుడు రాజస్థాన్ కు చెందిన దినేష్ నుంచి 750 గ్రాముల నల్లమందు ను పోలీసులు స్వాదీ.నం చేసుకుని అరెస్టు చేశారు.దీని విలువ సుమారు రూ.3.50 లక్షల విలు వగా పోలీసులు అంచనా వేశారు. దీనితో పాటు ఓ బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

## నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యం

• ఎమ్.డి.ఎస్, పి.హెచ్.డి డాక్టర్ సోనియా దత్త

**ఖైరతాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** జీవితంలోని ప్రతి దశలోనూ మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడం ఎంతో ముఖ్యం అని ప్రజా ఆరోగ్య దంత వైద్య విభాగంలో ప్రొఫెసర్, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీలో పీహెచ్‌డీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వయసు పెరిగే కొద్దీ అవసరాలు మారవచ్చని, వృద్ధులు ప్రత్యేకమై న సవాళ్లను ఎదుర్కోవచ్చున్నారు. ఈ సవాళ్లు నోటి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా శరీర ఆరో గ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. క్రమం తప్పకుం డా దంత పరీక్షలు అవసరం అన్నారు. ఐడిఎ సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ గల డాబర్ రెడ్ టూత్ పేస్ట్ నోటి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయ పడతాయన్నారు.

## ఇసుక మాఫియా ఆగడాలు ఆగడం లేదు

• ఒక్క ట్రిప్ ట్రాక్టర్ నాలుగువేల పైమాటే
• ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నడ్డి విరుస్తున్న ఇసుక మాఫియ

**జిల్లెడ్ చౌదరిగూడ జులై 30 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే లబ్దిదారులు ఇసుక మాఫియా వల్ల ఇబ్బందులు ఎదురుకుంటున్నారు రేటు ఏకువ ఇస్తే పోస్ట లేకుంటే పోయాను అనే రీతిలో ఇసుక మాఫియ పోకడలు ఎక్కువైనాయి ఆర్థిక భారం పెరుగుతుందని లబ్దిదారులు వాపోతున్నారు. అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## నాగదేవత అమ్మవారి కళ్యాణ మహొత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జులై 29 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్‌లోని నాగదేవత ఆలయంలో నాగ పంచమి సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహొత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నాగపంచమి రోజున అమ్మవారి కళ్యాణ వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. వైభవంగా నాగదేవత అమ్మవారి కళ్యాణ మహొత్సవాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ఖాదర్, ఓంకార్ రెడ్డి, జల్ల లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, మహిళ నాయకురాలు తారకరాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ చారి, ఉదయ్ గంజి, సురేష్, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్ కె, నాగరాజు, కొండా శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

• పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి




**శంకర్ పల్లి జూలై 29(జనంసాక్షి):** ఉపాధ్యాయుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, టంగుటూరు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల, జనవాడ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో మంగళవారం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డును మంజూరు చేయాలని,పదివేల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేసి, వీటిని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూల్ను విడుదల చేసి సీనియర్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని, వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా అన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, పెండింగ్ కరువు బత్యం నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.2023 జూలై 1వ తేదీ నుంచి రావాల్సిన పిఆర్సిని వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల పిఆర్టియు అధ్యక్షుడు బి. మాణిక్యం,ప్రధాన కార్యదర్శి కే. బాలరాజ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి రాములు సంజీవరావు, హరి పాషా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రమ, జిల్లా కార్యవర్గ సభ్యులు అష్రఫ్ ఖాన్, మల్లేశం మండల అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు యాదయ్య, ఉదయ్ కిరణ్,రాణి, విజయలక్ష్మి, పద్మ, కృష్ణవేణి, గాయత్రీ, జ్యోతిర్మయి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో చేసిన ఉద్యోగాల్లో సంతృప్తి

• ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు



**ఖైరతాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** అంకిత భావంతో చేసిన ఉద్యోగాల్లో సంతృప్తి ఉంటుందని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు అన్నారు. రాష్ట్ర రవాణా శాఖలో నూతనంగా ఎంపికైన 102 మంది అసిస్టెం ట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్స్ కు గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో 16 రోజుల శిక్షణ ముగింపు సమావేశం మంగళ వారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర రావు మాట్లాడుతూ 16 రోజుల శిక్షణలో అభ్యర్థుల్లో సేవాభావం, విధి నిర్వహణలో అంకితభావం గమ నించామని అన్నారు. ఉద్యోగ విరమణ వరకు ఇదే విధమైన సేవాతత్పరత భావం కలిగి ఉండాలని ఈ సందర్బంగా వారిని ఉద్దేశించి అన్నారు. 16 రోజుల ఈ శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఆటో మొబైల్ ఇంజనీరింగ్ లో వస్తున్న ఆధునిక సాంకే తిక విధానాలు, ట్రాఫిక్ మేనేజిమెంట్ లో ఆర్టిఫి సియల్ ఇంటలిజెన్సు, అడ్వాన్సుడ్ డ్రోన్ టెక్నా లజీ, ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్, బ్రేకింగ్ సిస్టం, రోడ్ ప్రమాదాల నిర్వహణ, రోడ్ సేఫ్టీ తదితర సంబం ధిత విషయాలపై సీనియర్ ఫ్యాకల్టీల ద్వారా శిక్ష ణ ఇచ్చామన్నారు. అతిథులు మేడ్చల్ రంగారెడ్డి జిల్లా రవాణా అధికారి రఘునందన్ గౌడ్, సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం హెడ్ డాక్టర్ ఆర్. వెంకట రెడ్డి అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలేజ్ చీఫ్ ఎస్.లక్ష్మి కాంతరావు, డిప్యూటీ ఛీఫ్ డాక్టర్ పి.రాజారావు, రవాణా అధికారి చంద్రశేఖర్, మేనేజిమెంట్ టెక్నా లజీ విభాగం హెడ్ డాక్టర్ జ్యోతి, సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం ఫ్యాకల్టీ సి.హెచ్ తిలక్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సునీత పాల్గొన్నారు .

## ఏఐజి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**మొయినాబాద్ జూలై 29 (జనంసాక్షి) :** ఈరోజు శ్రీరామ్ నగర్ గ్రామంలో హాస్పిటల్, IIPH-H ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో లివర్ స్కానింగ్, రక్తపరీక్ష, బిపి, షుగర్, పరీక్షలు చేసి వారికి ఉచిత మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ చన్వేల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పట్నం రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఇంద్రపార్టీ శివ శంకర్, మాజీ వార్డ్ సభ్యులు పట్నం అమరేందర్ రెడ్డి, వడ్డే యాదయ్య, పట్టం సుధాకర్ రెడ్డి, సిడిగిద్ద జంగారెడ్డి, మానక,వినోద్, వడ్ల మహేందర్ చారి, మానక ప్రవీణ్, 165 బూత్ అధ్యక్షులు రైనట్ల శివ గౌడ్, రేనట్ల మల్లేష్,గౌడ్, ఏర్పుల దయాకర్, రఘుగౌడ్, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### సీఎం రిలీఫ్ ఫండ్

## నిరుపేదలకు వరం లాంటిది

• కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్




**దోమ జులై 29 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోర్నాలపల్లి గ్రామస్తులైన సత్యనారాయణ రెడ్డి కి 20000/- వేల రూపాయలు, మంగలి హరి చరణ్,కు 54000/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో దోర్నాలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పట్లోళ్ల నాగేందర్ రెడ్డి , పట్లోళ్ల వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, హరిజన వెంకన్న, ఉప్పరి మొగులయ్య, గోపాల్, బచ్చలి కృష్ణయ్య, తదితరులు గ్రామసభలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్



**కేశంపేట్, జూలై 26 (జనంసాక్షి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బీజేపీ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై స మావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకా లను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచి ంచారు. మండలంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున గెలుపొందాలని అన్నారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన వ్యూహాలను వివ రించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపా రావు మాట్లాడుతూ... మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ అమలుకై బిజెపి కార్యకర్తలు పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అందె బాబయ్య మాట్లాడుతూ .. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయని అన్నారు. మంచి నాయ కత్వం, కార్యకర్తలు ఉన్న బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందె అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జ్ మహే ష్, మండల ఎన్నికల ప్రబారి చెంది మహేందర్ రెడ్డి , నాయకులు మోటే శ్రీనివాస్ , పసుల నరసి ంహ, రోల్లు రఘురాం గౌడ్, పాలాది శ్రీనివాస్ , కల్వకోలు తిరుపతి , కంచుకోట నర్సింలు, తట్టే పల్లి నరసింహ , సోప్పరి నరసింహ , సిల్వేరు లింగయ్య , నరేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ గౌడ్ , పాండురంగారెడ్డి, పారేష్ , భక్తవత్సల్ , ఐలయ్య , బండ వెంకటేష్, జైపాల్ రెడ్డి, రాజు నాయక్, వీరేందర్ నాయక్ , యాదమ్మ, మల్లేష్, కుమార్, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు కె.రామస్వామి



**చేవెళ్ల, జూలై 29 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు కొజ్జెంకి రామస్వామి పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్లలోని భూపోరాట కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి అధ్యక్షతనలో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో సిపిఐ జిల్లా 17 వ మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని, ఈ మహాసభలలో రంగారెడ్డి జిల్లాలో అన్ని గ్రామాలకు పార్టీ గ్రామ శాఖల నిర్మాణం చేపట్టడానికి భవిష్యత్తు కార్యాచరణ అదేవిధంగా ప్రజాసంఘాలను బలోపేతం చేయడానికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల పట్టాల కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల. గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, మండల కౌన్సిల్ సభ్యురాలు లలిత, నరసయ్య, పెంటయ్య, శ్రీకాంత్, వెంకటమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూమికాజేసిన వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష

**కొడంగల్ ,జూలై 29(జనంసాక్షి):** నకిలీ పత్రాలు సృష్టించి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నించిన సంఘటనలో కొడంగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీరామ్ మంగళవారం ఓ వ్యక్తి కి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2015వ సంవత్సరం లో కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జయినుద్దీన్ కు సంబంధించిన సర్వే నంబర్ 297లో 38 గుంటలు, సర్వే నంబర్ 41 లో 11 గుంటలు మొత్తం ఎకరా తొమ్మిది గంటల భూమిని అదే గ్రామానికి చెందిన జీడి మల్లేశం నకిలీ పత్రాలు సృష్టించి కొడంగల్ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా అప్పటి తహసిల్దార్ రవికుమార్ నకిలీ పత్రాలుగా గుర్తించి కొడంగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ ఐ కే. సత్యనారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తుతో చార్జిషీటును కొడంగల్ మున్సిఫ్ కోర్టులో అందించారు. కేసుపై వాదోపవాదాల అనంతరం నేరస్తుడు జీడి మల్లేశంకు మంగళవారం మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూపాయలు 500 జరిమానా విధిస్తున్నట్లు న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పునిచ్చినట్లు కొడంగల్ ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు. పీపీ అభినయ్, ప్రస్తుత ఎస్ ఐ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్ రమేశ్ లు నేరస్తుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించారు.

## నాగుల పంచమి జరుపుకున్నారు



**మొయినాబాద్ జూలై 29 (జనంసాక్షి) :** మండల మంగళవారం నాడు పరిధిలో పలు గ్రామాల అజిత్ నగర్ బాకారం పెద్ద మంగళారం చిన్న మంగళారం షాపూర్ సురేందర్ వెంకటాపూర్ చాకలి గూడ కోల్కత్త మొయినాబాద్ శ్రీరామ్నగర్ మహిళలు అధిక సంఖ్యలో నాగుల పుట్టలో పాలు పోసి నాగుల పంచమి జరుపుకున్నారు అన్ని దేవాలయాలు మహిళలతో పూజలు చేశారు.

## తాండూర్‌లో మంత్రుల సందడి

- బుయ్యని నివాసంలో ఆత్మీయ కలయిక





**తాండూరు జులై 29(జనంసాక్షి):** తాండూంలో జరిగిన అధికారిక కార్యక్రమం అనంతరం, రాష్ట్ర కేబినెట్‌కు చెందిన ప్రముఖ నేతలు గౌరవ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భన ఒక ఆత్మీయ మధుర క్షణంగా నిలిచింది. ఈ ఆత్మీయ కలయికకు హాజరైన ప్రముఖులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ,చీఫ్ విప్ , ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి , ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మంత్రులను సన్మానించి, ఆత్మీయంగా ఆహ్వానించారు. మంత్రులు కూడా కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు.

## హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించం

- బిజెపి నాయకులు ఎల్గని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్ జూలై 29 (జనంసాక్షి) :** హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదని బిజెపి నాయకులు ఎల్గని వెంకటేష్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయం ప్రహారి గోడను హైడ్రా అధికారులు శనివారం కూల్చివేడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఎల్గని వెంక టేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా దేవాలయ ప్రహారిగోడను కూల్చివేశారన్నారు. చెరువును ఆక్రమించి మైనార్టీ కళాశా లను ఏర్పాటు చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రశ్నించారు. హిందూ గుడులు, పేద ఇళ్లు మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని మండి పడ్డారు. ఆ కళాశాల జోలికి ఎందుకు వెళ్లడం లేదని, వెంటనే వాటిని కూడా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదన్నారు.

## శరవేగంగా గ్రామ దేవతల ఆలయ నిర్మాణ పనులు



**కేశంపేట్ , జూలై 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో ఎల్లమ్మ ,వీరనాగమ్మ నూతన దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయ దర్వాజ ముఖద్వారాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కరోళ్ళ బాలకిష్టయ్య ,కడుపు రామయ్య, పంది జంగయ్య, బుడ్డ నాగయ్య,మాజీ వార్డు నెంబర్ లింగం, కే.అంజయ్య, భీమయ్య, మహలింగం,కోడిగండి కృష్ణయ్య, కరోళ్ళ చెన్నయ్య,కడుపు మల్లేష్, భిక్షపతి, రమేష్ మేస్త్రి శ్రీను,కరోల్ల నర్సింహ, మల్లేష్,బాలరాజు, జంగయ్య, కుమార్, లింగం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాకుకు గురైన బాధితుడికి అండగా పిట్టల నాగరాజు



**మల్కాజిగిరి,జూలై29 (జనంసాక్షి):** వినాయక నగర్‌లో నివాసముంటున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త జయంతి కుమారుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గాయల పాలైనందున అతని వైద్య ఖర్చుల నిమిత్తం మల్కాజిగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు 15వేల రాపాయలు ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలు ద్వంద వైఖరి ప్రజలు మేల్కొనాలి!

- తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి కన్వీనర్ నీలి రాములు



**మోమిన్ పేట జూలై 29(జనంసాక్షి):** ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రంలో రాజకీయ పార్టీలు మళ్లీ నాటకాలు ఆడుతున్నాయి తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నీలి రాములు ఆరోపించారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. బీసీలపై ప్రేమ చూపించేది ఎన్నికల సమయంలో మాత్రమే. అధికారంలో ఉన్నప్పుడు బీసీల హక్కులను కాదనేది వారి వాస్తవ రూపం. అధికారంలో ఉన్నప్పుడు బీసీ రిజర్వేషన్లను తగ్గిం చిన పార్టీ బీఆర్ఎస్‌అసెంబ్లీలో ఒక మాట, కేంద్రంలో మరో మాట చెప్పే పార్టీ బీజేపీ బీసీ రిజర్వేషన్లపై పూర్తిగా ద్వంద వైఖరి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లు ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలకు తప్పుడు హామీలు, ప్రేమ చూపిస్తు న్నాయిఇప్పుడు మరోసారి బీజేపీ ముస్లింలకు 10% రిజర్వేషన్లు పేరుతో కొత్త డ్రామాకు ఆడుతున్నారు. ఈ మూడు పార్టీల వైఖరి చూస్తే, బీసీలను ఓటు బ్యాం కులుగా మాత్రమే చూసే తత్వం స్పష్టంగా కనిపిస్తుంది. బీసీ హక్కులపై నడిచే పోరాటమే దేశానికి సమగ్ర సామాజిక న్యాయం తీసుకురాగలదు. బీసీలు మేల్కొ నాలిస్వరాజ్యానికి మించిన స్వాభిమానం కావాలి! రిజర్వేషన్లు సద్వినియోగం అయ్యేలా, రాజకీయాల్లో నమ్మకమైన ప్రత్యామ్నాయ శక్తి కోసం పోరాటం అవ సరం ఉందని ఆయన అన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ నివాసాల కోసం వివిధ బస్తీలలో అధికారుల స్థలాల పరిశీలన



**నిజాంపేట్ జూలై 29(జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, దండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్, గండిమైసమ్మ తహసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి స్లమ్ లలో గుడిసెలు, మట్టి గోడలు మొదలగు ఇండ్లలో ఉన్న వారిని గుర్తించి, ఒకటే దగ్గర నివసించే కుటుంబాల కోసం సగటున 400 గజాలు పైన ఉన్న వారి స్థలంలో వారికి ఇష్టమైతే, ప్రభుత్వం సపకారం అందించేందుకు వారి వద్ద నుండి రాతపూర్వకంగా అగ్రిమెంట్ తీసుకొని డబల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వటానికి, మంగళవారం అధికారులు పరిశీలన చేశారు, బహదూర్ పల్లి తండా నందు, దొమ్మర పోచం పల్లి, సాయి పూజ కాలనీ సర్వేనెంబర్ 120 నందు, గాగిలాపూర్ సర్వే నెంబర్ 214 నందు, పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి డీఎస్పీ శ్రీనివాస్

- బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ తనిఖీ
- సైబర్ క్రైమ్ మోసాలా పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి



**బొంరాస్ పేట,జూలై 29(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను పరిగి డిఎస్పి శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిఐ శ్రీధర్ రెడ్డి,జి.బాల వెంకటరమణ పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం డిఎస్పి శ్రీనివాస్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.సైబర్ క్రైమ్ మోసాలు,రోడ్డు ప్రమాదాలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## సన్నవడ్ల బోనస్ చెల్లించాలి

- సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి



**దోమ జులై 29 (జనంసాక్షి):** రైతులకు సన్నవడ్ల బోనస్ డబ్బులు చెల్లిం చాలని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి ప్రభు త్వాన్ని కోరారు. గత రబి సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని సేకరించేందుకు మోత్కుర్, దిర్సంపల్లి,గ్రామాల్లో పిఏసిఎస్ ఐకెపీ సంస్థల నిర్వాహణలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా మండల వ్యాప్తంగా రైతులు 34000/- వేల బ్యాగు లకు పైగా సన్న రకం ధాన్యం విక్రయించారాని అందుకు క్వింటాలుకు సన్న రకానికి 500/- రూపాయలు బోనస్ రైతులకు నేటికీ అందలేదు అని కె.రాజిరెడ్డి తెలిపారు.మళ్ళీ ఖరీఫ్ సీజన్‌లో పెట్టుబడి అవసరం ఉంటుంది కనుక పనులు దగ్గర పడుతున్న బోనస్ డబ్బులు రాక రైతులు ఎదురు చూస్తున్నారు. అని బోనస్ డబ్బులు రిలీజ్ చేయాలనీ రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.మండల వ్యాప్తంగా రెండు కేంద్రాల ద్వారా 13600/- క్వింటల్లకు పైగా సన్న ధాన్యం బోనస్ దాదాపు డెబ్బై లక్షల రూపాయల రైతులకు అందాల్సి ఉందన్నారు.

## నాగమ్మ తల్లి చల్లంగా దీవించమ్మ

- ఘనంగా నాగుల పంచమి



**బొంరాస్ పేట,జూలై 29 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా మంగళ వారం శ్రావణమాసంలో ప్రతి ఏట నిర్వహించే నాగుల పంచమి వేడు కలను మహిళలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. పలు గ్రామా ల్లో మహిళలు నాగదేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనం తరం పుట్టలో పాలు పోసి అమ్మా నాగమ్మ తల్లి చల్లంగా దీవించమ్మా .. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండేలా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు.

## పల్లవి మోడల్ స్కూల్లో ఘనంగా విద్యార్థినేతల పదవీ స్వీకారంత్వం



**బోడుప్పల్ జూలై 29(జనంసాక్షి):** బోడుప్పల్లోని పల్లవి మోడల్ స్కూల్లో మంగళవారం విద్యార్థి నాయకుల పదవీ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెప్టెన్ సాయి కుమార్, ప్రత్యేక ఆహ్వానితురాలు లక్ష్మి అన్నపూర్ణ చింతలూరి, పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హజరయ్యారు. కార్యక్రమానికి ముందు అతిథులు దీప ప్రజ్వలనంతో ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థి నాయకుల గౌరవ వందనాలను స్వీకరించారు. ఆ తర్వాత పాఠశాలకు విద్యార్థి నాయకులను ఎన్నుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథులు సాయికుమార్ తమ ప్రసంగానికి ముందు విద్యార్థి నేతలుగా ఎన్నికైన వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకునేలా ఉండాలని తెలిపారు. మంచి అలవాట్లను అలవరుచుకోవటం వలన అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని తెలిపారు. అంతేకాక ముఖ్యంగా విద్యార్థులు నడుచుకోవలసిన ముఖ్య విషయాలను ఆయన వివరించారు. ప్రత్యేక ఆహ్వానితురాలు లక్ష్మి అన్నపూర్ణ చింతలూరి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువు, క్రమశిక్షణ మంచి మార్గంలో వెళ్ళేలా పాటుపడాలని సూచించారు. విద్యార్థులు తమకు తాము తక్కువ అంచనా వేసుకోకూడదన్నారు. పెద్దలు కూడా పిల్లలను చూసి నేర్చుకునేలా తయారవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకులుగా తీసుకున్న బాధ్యతలో ఎంతో విలువ ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భముగా పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులు ఎప్పుడూ కూడా ఇంకొకరికి ఆదర్శంగా ఉండేలా నడుచుకోవాలని, మంచి అలవాట్లను రూపొందించుకోవాలని హితవుపలికారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించటానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన.. కార్పొరేటర్ స్వర్ణరాజ్



**కాప్రా జులై 29 (జనంసాక్షి):** కాప్రా డివిజన్ పరిధిలోని ఎన్.ఆర్.ఐ కాలనీలో రూ. 59లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్ల పనులు మంగళవారం స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణ రాజు మాట్లాడుతూ - ఎన్.ఆర్.ఐ కాలనీ ఏర్పడి దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్న నేపధ్యంలో కాలనీ వెంచర్ ఏర్పాటు సమయంలో నిర్మించిన అంతర్గత రోడ్లు-గుంతల మయమై కాలనీ వాసులు తనకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తో కాలనీలో రూ. 59లక్షల నిధులు మంజూరు చెయించి, రోడ్డు నిర్మాణపనులు ప్రారంభిస్తున్నానన్నారు. ఇటీవల కాలంలో పునరుద్దరించి సుందరికరించిన పార్క్ ను పరిశీలించారు. ప్రథమపురి కాలనీ లో రూ. 32.30లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మిచామని, షిరిడీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు రూ.56 లక్షలు మంజురు చేయించామని,శ్రీసాయిబాబా నగర్ ఆర్‌టిసి కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం రూ. 48 లక్షలు, వినాయక నగర్ కాప్రాలో రూ18.80లక్షలు సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు ఆయాయని, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ నిధులను మంజూరు చేయించి డివిజన్ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. హైటెన్షన్ రోడ్డు లోని నందిని హాస్పిటల్ నుండి కట్టమైసమ్మ గుడి వరకు, సైనిక్ పురి హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి కాప్రా స్కూల్ ప్రక్కన బొడ్రాయి వరకు, దాబా గార్డెన్ నుండి విద్యభారతి హై స్కూల్ వరకు ప్రధాన రహదారుల నిర్మాణం కొరకు రూ -(కోటిడెబ్బైఎనిమిదిలక్షలయాభైవేలు) ప్రత్యేక నిధులు మంజూరు చేయించారని తెలిపారు. డివిజన్ పరిధిలో కాలనీలు, బస్తీల అభివృద్ధికి తాను నిర్విరామంగా కృషి చేస్తున్నానన్నారు. అనంతరం ఎన్.ఆర్.ఐ కాలనీ అధ్యక్షులు శ్రీ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ- కాలనీ ఏర్పడి నాటి రోడ్లు, త్రాగునీరు, పార్క్ అభివృద్ధి వంటి సమస్యలను కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కు విన్నవించిన సందర్భంలో వారు మా కాలనీవాసులకు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఒక్కొక్కటిగా అనగా ముందు త్రాగునీటి సదుపాయం కల్పించి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. తర్వాత పార్క్ అభివృద్ధి పరిచి సుందరీకరించి ఆహ్లాధకరమైన పార్క్ ను నిర్మించారు. ఈరోజు రూ. 59లక్షల వ్యయం తో అంతర్గత ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి మా ఎన్ఆర్ఐ కాలనీ వాసులకు గతంలో తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి వంటి అరుదైన నాయకులే నేటి సమాజానికి అవసరమని వారికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని, కార్పొరేటర్‌కు ధన్యవా దములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ అధ్యక్షులు శ్రీ కొబ్బనూరి నాగశేషు గారు, ఎన్ ఆర్ ఐ కాలనీ, కాలనీ, వినాయక నగర్ కాలనీల రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలి

- దోమ మండల బీజేపీ అధ్యక్షుడు బొంగు మల్లేశం



**దోమ జులై 29 (జనంసాక్షి):** ఈరోజు మండల ఎన్నికల కార్యాచరణ లో భాగంగా దోమ మండలంలో అయినపూర్ గ్రామంలో నిర్వహించిన మండల కార్యశాల కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంగు మల్లేశం మాట్లాడతూ ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని పిలుపుని ఇచ్చారు. ఇందులో భాగంగా మండల ఇంచార్జ్ పెంటయ్య గుప్తా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలతో మమేకమై ఉండి కుటుంబ సభ్యుల కలిసిపోవాలి అని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు మాట్లాడుతు వచ్చే ఎన్నికలు మనకు ఎంతో ముఖ్యని కార్యకర్తలు నాయకులుగా మరియు ప్రజా ప్రతినిధులుగా అయ్యే అవకాశం ఉందని ఉన్న అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు సీత్వ బలరాజ్, మరియు శేరి రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు దోమ నర్సిములు,ప్యాట అశోక్,ఉపాధ్యక్షులు బోయిని బాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి, జులై 29 (జనంసాక్షి):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మెడికల్ సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం న్యూ మిర్జాల్ గూడ లోని వెంకటాద్రి నగర్‌లో గల శ్రీ కట్ట మైసమ్మ ఆలయ దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు తీర్థప్రసాదాలు అంద జేసే శాలువాలతో సత్కరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్ .ఆలయ కమిటీ అధ్యక్షురాలు భాగ్యవతి కార్యదర్శి విజయ్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కట్టుకున్న భర్తను హత్య చేసేందుకు భార్య కుట్ర

- పథకం ప్రకారం మద్యం సేవింప చేసి హత్య చేసేందుకు భార్యతో సహా నలుగురు వ్యక్తుల అరెస్టు.
- బీరు సీసాలతో రాళ్లతో దాడి చేయడంతో స్పృహ కోల్పోవడంతో చనిపోయిందని పరారైన నిందితులు.
- చావు అంచు నుంచి బయటపడిన బాధితుడు సమీప ంలోని సోదరుని ఇంటికి వెళ్లి దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**నిజాంపేట్ జూలై 29(జనంసాక్షి):** సాక్షాత్తు కట్టుకున్న భర్తను హత్య చేయిం చేందుకు పాల్పడిన భార్య కేసు విషయంలో త్రుటిలో హత్యాయత్నం నుంచి బయటపడిన కేసులో భర్త ఫిర్యాదుతో భార్యా తో పాటు స్నేహితులు అరెస్ట్ ఫస్ట్ అయిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాందాస్ నాయక్ (33) నివాసం రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్. సొంత ఊరు పెద్దగూడెం తాండ వనపర్తి జిల్లా వాస్త వ్యులు. రాందాస్ నాయక్ కు పదహారేళ్ల క్రితం జ్యోతి అనే మహిళతో వివాహం జరిగింది వీరికి ఇద్దరు సంతానం. ఇదిలా ఉండగా కొన్ని సంవత్సరాల నుంచి రాందాస్ నాయక్ జ్యోతిల మధ్య మనస్పర్ధలు వచ్చి గొడవల కారణంగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో భార్య అయిన జ్యోతి ఫిర్యాదుతో రాందాస్ నాయక్ అతని కుటుంబ సభ్యులపై 498 గతంలో కేసు నమోదు అయింది. రాందాస్ నాయక్, జ్యోతి మూడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు . భర్తతో దూరంగా ఉన్న జ్యోతి రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉంటూ ప్రగతి నగర్ ఏరియా లో ఒకచోట రొట్టెలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంది. తర్వాత ఒక నెల రోజుల క్రితం జ్యోతి , రాందాస్ నాయకుల ఇరువురి పెద్దమనుషులు భార్యాభర్తలు కలిసి ఉండాలని సర్ది చెప్పి ఇద్దరూ జ్యోతి ఉండే ప్రదేశమైన రాజీవ్ గృహకల్ప లోని ఇంటిలో ఉండేలా చూశారు. ఇట్టి విషయంలో కోపంతో ఉన్న జ్యోతి ఎలాగైనా రాందాస్ నాయక్ కుని కొట్టి తరిమేయాలి లేదా చంపేయాలి అనే ఉద్దే శంతో తన స్నేహితుడైన గోపి బంధువైన హేమంత్ లతో ఇట్టి విషయాన్ని చర్చించి ఒక పథకం ప్రకారం రాందాస్ నాయక్ ని కొట్టి తరిమేయాలి లేదంటే చంపేయాలి అనే ఉద్దేశంతో తేదీ 26.7.20 25 నాడు రాత్రి అందాజా ఎని మిదిన్నర గంటలకు జ్యోతి రాందాస్ నాయక్ కు ఫోన్ చేసి తను రొట్టెలు చేసే ప్రదేశం అయినటువంటి ప్రగతి నగర్ కు రమ్మనగా రాందాస్ నాయక్ వచ్చాడు. అలాగే ముందుగా అనుకున్న పథకం ప్రకారం గోపి అక్కడికి ముందుగానే వచ్చి ఉన్నాడు. అలా చెప్పిన తర్వాత గోపి హేమంత్ యొక్క పిలుపుమేరకు వాళ్ల స్నేహితుడైన శ్రీకాంత్, కరీముద్దీన్ సుబోధులు గోపి రాందాస్ నాయక్ లు మద్యం సేవిస్తున్న లహరి గ్రీన్ పార్క్ కు వచ్చి మూకుమ్మడిగా బీరు సీసాలతో రాళ్లతో దాడి చేసి రాందాస్ నాయక్ ని రక్త గాయాలతో అక్కడ పడేసి రాందాస్ నాయక్ చనిపోయాడు నిర్ధారించుకొని అక్కడ నుంచి పారిపోయారు. ఒక గంట రాందాస్ నాయక్ నడుచుకుంటూ రాజీవ్ గృహకల్ప లో ఉంటున్న తమ్ముడి ఇంటికి వెళ్లి తర్వాత మమత ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లి బాచుపల్లి పోలీసులను ఆశ్రయించడం జరిగింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని జీరో ఎఫ్ఐఆర్ ను దుండిగల్ పిఎస్ కు జరిగింది. కేసును నమోదు చేసుకున్న దుండిగల్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు తేదీ 28.07.25 సాయంత్రం ఆరుగురి నిందితులను అరెస్టు చేయడం జరిగింది.

## రేషన్ డీలర్లతో తహాశీల్దార్ పద్మావతి సమావేశం



**బొంరాస్ పేట,జూలై 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని రేషన్ డీలర్లతో తహ శీల్దార్ పద్మావతి సమావేశం నిర్వహించారు.ప్రతి రేషన్ డీలరు ప్రజలకు రేషన్ షాపులో అందుబాటులో ఉండి సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశానికి హాజరు కావాల న్నారు.ప్రభుత్వం ఇటీవల నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారు లకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ఆదేశించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజ లు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యం లో అన్న దానం చేపట్టగా కుంట కోటిరెడ్డి- అంజమ్మ దంపతులు, కుంట సుధాకర్ రెడ్డి- శ్రావణి దంపతులు, కుంట వేద సీత, హిమశ్రీలు క్వింటాల్ బియ్యం అందజేశారు. అలాగే కవటం జైపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యు లు 6 వేల రూపాయలు అందజేశారు. దుండికూరి వెంకన్న బాబు - సాయిలత దంపతులు, సాయి తేజస్వి, అలాగే పాలకుర్తి సాయికిరణ్, అలాగే మెదక్ జిల్లా రామాయన్ పేటకు చెందిన మంచికట్ల శ్రీనివాస్- శ్రీదేవి అన్న దానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఉప ముఖ్యమంత్రితో ఆత్మీయంగా కలిసిన

- డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు జులై 29(జనంసాక్షి):** తాండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,అలాగే తెలంగాణ ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆత్మీయంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## ఈత మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి

- ఎక్సైజ్ ఎస్సై వెంకట్ రెడ్డి



**శామీర్ పేట (జనంసాక్షి):** ఈత మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత చేపట్టాలని మేడ్చల్ ఎక్సైజ్ ఎస్సై కే వెంకట్ రెడ్డి తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రం శామీర్ పేటలో గౌడ సంఘానికి ప్రభుత్వం కేటాయించిన సర్వేనెంబర్ 322 స్థలంలో మంగళ వారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి తో కలిసి ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛ మైన కల్లు అమ్మాలంటే ఈత, తాటి మొక్క లను అధికంగా పెంచాలన్నారు. నాటిన ప్రతి మొక్కను పరిరక్షించేలా బాధ్యతలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛమైన కళ్ళును విక్రయించ డానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం తెలంగాణ గీతా పనివారాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉష గౌని వెంకట నరసయ్య గౌడ్ మాట్లాడుతూ గీతా వృత్తిని కాపాడుకోవాలంటే అధికంగా ఈత, తాటి మొక్కలు నాటాలన్నారు. గౌడ సొసైటీలకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలలో మొక్కలు నాటి కుల వృత్తిని కాపాడాలన్నారు. ప్రభుత్వం, ఎక్సైజ్ అధికారులు సహకరిస్తారని తెలిపారు. నీరా కేంద్రా లను జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయ్యా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈత, తాటి మొక్కలు అధికంగా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జనగాని రాజు గౌడ్, ఎక్సైజ్ పోలీసులు శ్రీనివాస్, దినకర్, శామీర్ పేట గౌడ సంఘం అధ్యక్షుడు దేశం సంతోష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు బత్తిని కృష్ణ గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, దేశం పవన్ గౌడ్, గుల్యా గారి శేఖర్ గౌడ్, బండి వెంకటేష్ గౌడ్, ఆప్కారి నరేష్ గౌడ్, తూముకుంట శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం అధికారులతో కలిసి పర్యటన



**కొడంగల్, జులై 29(జనంసాక్షి):** కొడంగల్ మండలం కస్తూరు పల్లి గ్రామపంచాయతీలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం రెండవ రోజు ప ర్యటించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన వివిధ అభి వృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ రికార్డులను తనిఖీ చేశారు.కేంద్ర ప్రభుత్వంచే మంజూరైన నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ,నర్సరీల పనితీరు మొక్కల పెంపకం పై వివరాలు క్రీడ ప్రాంగణం పశువుల షెడ్డులు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి భూమి చదును చేసే విధానాన్ని పరిశీలించి ఇం దిరమ్మ ఇండ్లు, పెన్షన్స్ వృద్ధాప్య వితంతు వికలాంగులు జాబ్ కార్డ్స్ పరి శీలన ఐకెపి ఉమెన్స్ ఎంపైర్మెంట్ పై వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పనుల నిర్వహణపై వారు మాట్లాడు తూ ఎన్ఆర్ఐజీఎస్‌తో పాటు ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే ఇతర ని ధులను ప్రజలకు సక్రమంగా ఉపయోగపడేలా ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని స్థానిక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నేష నల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు జోసెఫ్ వినోద్ ,ఎంపీడీవో ఉషశ్రీ ,ఏపీడి సరళ, పిఆర్డిఈ సుదర్శన్ రావు,ఎంపీఓ జైపాల్ రెడ్డి ,ఏఈపిఆర్ కిరణ్ రెడ్డి ,ఎపిఓ రాములు డిఆర్డిఏ ఈసీ సైదులు ,ఇంజనీ రింగ్ కన్సల్టెంట్ సతీష్ టెక్నికల్ , టెక్నికల్ అసిస్టెంట్ రాజు, పంచా యతీ కార్యదర్శి జగదీష్,ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందమ్మ, పాల్గొన్నారు.

## గోల్కొండ మిలిటరీ ఏరియాలో చిరుత కలకలం



**రాజేంద్రనగర్ ,జూలై29(జనంసాక్షి):** గోల్కొండ ప్రాంతంలో చిరుత సం చారం కలకలం రేపుతుంది. మంగళవారం అర్ధరాత్రి ఇబ్రహీంబాగ్ మిల్ట్రీ ఏరియాలో రోడ్డు దాటుతూ కనిపించిన దృశ్యాలు సిసి ఫుటేజీలో రికార్డయ్యాయి. చిరుత తారామతి ,బారామతి వెనుకవైపు మూసి నది ప్రాంతంకు వెళ్లినట్లు సీసీ ఫుటేజీలో రికార్డ్ అయినట్టు అటవీశాఖ అధికారులు గుర్తించారు.

## వైభవంగా విజయ గణపతి దేవాలయం వద్ద నాగుల పంచమి వేడుకలు



**అల్వాల్,జులై29 (జనంసాక్షి):** అల్వాల్ లోతుకుంట మెయిన్ రోడ్‌లోని విజయ గణపతి దేవాలయం వద్ద నాగదేవత పుట్టలో నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు ప్రకా శ్‌బాబు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులను ఆకట్టు కున్నాయి. మహిళలు పెద్ద ఎత్తున హాజరై పుట్టలో పాలుపోసి నాగదే వతను పూజించారు. కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్, నరేందర్, గోవర్ధన్ రెడ్డి, శ్రీను, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన మండల విద్యాధికారి అంజిలయ్య



**మర్పల్లి జూలై 29 (జనంసాక్షి):** విద్యార్థినీలకు మెనూ ప్రకారం నాణ్యమై న భోజనం అందించాలని మండల విద్యాధికారి అంజిలయ్య, ఎంపీడీవో జయరాం పేర్కొన్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం వారు సంద ర్శించారు. అక్కడ ఉన్న వంట గదిని పరిశీలించారు. బియ్యం కూరగా యలను నాణ్యతను పరిశీలిం చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహంలో పరిశుభ్రత కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సమీనా, పాల్గొన్నారు.